# సింగరేణి భవిష్యత్తుకు భరోసా...

- డిప్యూటీ సీఎం భట్టి..





హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి భవిష్యత్, విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వంపై ప్రత్యేక దృష్టిసారించింది. సింగరేణి కేంద్రమైన ఖమ్మం జిల్లాలో జన్మించి.. పీపుల్స్ మార్చ్ పేరుతో సింగరేణి జిల్లాలో సుదీర్ఘ పాదయాత్ర చేసిన భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం కావడం, ఇంధన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో సింగరేణి దశ తిరిగింది. సింగరేణి ప్రగతి కోసం. రాజకీయాలకు అతీతంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా 135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉండి దక్షిణ భారత దేశ ఇంధన మిగతా 2లో..

## కొత్త న్యాయ చట్టాల అమలుతో న్యాయ సంక్షోభం

- మాస్ లైన్ సెమినార్
- ప్రొఫెసర్ మురళీ కర్ణం

2 లో

## పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోండి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

4 లో



కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శనివారం 13, జూలై 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చెయ్యాలి

5 లో





## మధిర జి.వి అకాడమీ రైనీడే వేడుకలు





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** వర్షాకాలం కావడంతో మధిర జి.వి అకాడమీ పాఠశాల నందు రైనీడే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుండి 5వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.దీని యొక్క ప్రాముఖ్యతను, ఆవశ్యకతను పాఠశాల చైర్మన్ గోపీచంద్ వెంపటి విద్యార్థులకు వివరించారు. వర్షాకాలం వర్షాకాలం కావడంతో ఈ కాలం యొక్క లాభనష్టాలు విద్యార్థులకు కూడా తెలవాల్సిన ఆవశ్యకత ఉండడంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వర్షాకాలంలో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు,వర్షాల యొక్క ఆవశ్యకతను, వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరావు, జోనల్ హెడ్ ఎస్.రాజేశ్వరి, బ్రాంచ్ హెడ్ యండి. నహర్ సుల్తానా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర ఎంప్లాయిస్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన జంగం వసంత రాణి ని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వసంతరాణి ఎంప్లాయిస్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించారని ఆయన గుర్తు చేశారు. ఆమెతోపాటు బదిలీ అయిన మరి కొంతమంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్తుకు భరోసా...

(మొదటిపేజీ తరువాయి..)

అవసరాలను తీర్చుతున్న సింగరేణి మనుగడకు కీలకమైన నూతన బొగ్గు బ్లాక్ లు, తొలిసారిగా ఆ సంస్థ తెలంగాణ వెలుపల చేపట్టబోతున్న నైనీ ప్రాజెక్టు త్వరితగతిన ప్రారంభమయ్యే విషయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే సింగరేణి అవసరాలు, ప్రభుత్వం నుంచి లభించాల్సిన సాయంపై సింగరేణి ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అనంతరం కంపెనీ మనుగడ కోసం తాడిచెర్ల బ్లాక్-2, నైనీ ప్రాజెక్టు అత్యవసరమని గుర్తించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ఏడాది మార్చి 7వ తేదీన ప్రత్యేకంగా అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి సింగరేణికి తాడిచెర్ల బ్లాక్-2ను కేటాయించాలని, ఇందుకోసం ముందస్తు అనుమతి ఇవ్వాలని కోరారు. అదే సమయంలో నైనీ ప్రాజెక్టును ప్రారంభించడలో స్టేజ్ -2 అనుమతులు త్వరగా లభించేందుకు కేంద్రం తరఫున చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై అప్పటి కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి సానుకూలంగా స్పందించారు. తాడిచెర్ల విషయంలోనూ, నైనీ విషయంలోనూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా రాష్ట్రానికి చెందిన కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క బొగ్గు గనుల కేటాయింపులో సింగరేణికి న్యాయం చేయాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దీనిపై కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ నైనీ బ్లాక్ విషయంలో వీలైనంత త్వరగా అటవీ భూమి బదలాయింపునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే సింగరేణి నైనీ బ్లాక్కు సంబంధించి స్టేజ్-2 అనుమతులతో పాటు వన్యప్రాణి సంరక్షణ ప్రణాళికకు ఆమోదం లభించిందు దున.. వీలైనంత తర్వగా అటవీ భూమిని కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం ఉదయం ఒడిశా రాష్ట్రంలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఠీ%ు%ని కలిశారు. ఒడిశాలో సింగరేణికి నైనీ ప్రాజెక్టును కేటాయించి దాదాపు పదేళ్లు అవుతోంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉప ముఖ్యమంత్రి హోదాలో కానీ.. మంత్రి హోదాలో కానీ ఏ ఒక్కరూ పర్యటించిన దాఖలాలు లేవు. కానీ సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం, సంస్థ ఉన్నతిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఢిల్లీకి, ఒడిశాకు ప్రత్యేకంగా వెళ్లారు. నైనీ విషయంలో అటవీ భూములు, చెట్ల గణన, తొలగింపు, హై టెన్షన్ లైన్ మళ్లింపు, సింగరేణి ప్రారంభించాలనుకుంటున్న పవర్ ప్లాంట్ కోసం భూమి తదితర అన్నింటిపైనా సమగ్రమైన విజ్ఞప్తి చేశారు. దీనిపై ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి సానుకూల స్పందనతోపాటు అన్ని శాఖలకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లడంతో సింగరేణి నైనీ నుంచి మరో మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభం కానుందని అధికార వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. సింగరేణిపై రాష్ట్ర ప్రభుత్వం.. ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి చూపుతున్న చొరవపై సింగరేణి వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# కొత్త న్యాయ చట్టాల అమలుతో న్యాయ సంక్షోభం

- **మాస్ లైన్ సెమినార్**
- **ప్రొఫెసర్ మురళీ కర్ణం**







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** జూన్ 1 నుంచి అమలవుతున్న నూతన నేర చట్టాలు వల్ల దేశంలో న్యాయ సంక్షోభం పెరిగిపోతుందని పౌర ప్రజాస్వామ్యక హక్కులు అణిచివేయబడతాయని నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీ కర్ణం అన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో జరిగిన సెమినార్లు ఆయన ముఖ్య అతిగా పాల్గొని ప్రసంగిస్తూ ఉభయ సభల్లో ప్రతిపక్ష పార్టీ సభ్యులను సస్పెండ్ చేసి నేర చట్టాలు ఆమోదింప చేశారని వీటి పై సమగ్రమైన చర్చ వివరణలు విశ్లేషణ లేకుండా అమలు చేస్తే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు .నేరాలకు సామాజిక ఆర్థిక పరిస్థితులు కారణమవుతా యని విషయాన్ని దృష్టిలో ఉంచుకొని న్యాయమూర్తులకు విచక్షణ అధికారాన్ని గత చట్టాలు కట్టబెడితే ప్రస్తుతం ఆ అవకాశం లేకుండా చేశారని అన్నారు. పాలనలో కఠినమైన నిర్ణయాలు తీసుకునే ఉద్దేశం కేంద్రా ఉండబట్టే ఇలాంటి చట్టాలను ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. జీవించే హక్కును, పౌర స్వేచ్ఛను కల్పించిన రాజ్యాంగ స్ఫూర్తిని ఈ భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కొన్ని సెక్షన్లు కఠినతరం చేశారని ఆయన అన్నారు పాలకులకు నిరంకుశ అధికారాన్ని కట్టబెట్టే చట్టాలు అమల్లోకి వస్తే పౌర ప్రజాస్వామిక స్వేచ్ఛ హక్కులు కూడా ఖనసం చేయబడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రాజ ద్రోహం చట్టాన్ని సుప్రీంకోర్టు రద్దు చేస్తే దొడ్డిదారిన దేశద్రోహం చట్టం పేరు మీద ప్రవేశపెట్టారని ఈ చట్టం దేశ పౌర ప్రజాస్వామిక సంస్థలపై ఎలా అమలు చేయనున్నారు మనకి ఇట్టే అర్థమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సమగ్రంగా చర్చించకుండా ప్రతిపక్షాలతో చర్చలు చేయకుండా న్యాయవాద సంఘాలు సంస్థలతో మాట్లాడకుండా ఈ నిరంకుశ చట్టాలు తీసుకురావడం తో న్యాయ సంక్షోభం పెరిగిద్దమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎఫ్ఐఆర్ నమోదుకు 14 రోజుల సమయం తీసుకోవడం, 14 సంవత్సరాలు శిక్ష ఉన్న యావ జీవవ కారాగార శిక్ష జీవిత ఖైదీగా మార్చి వేయడం. నిందితులు బెయిలు పొందటానికి అనేక ఆటంకాలు సెక్షన్లు తీసుకొచ్చారని ఆయన అన్నారు విస్తృత చర్చలు జరపాలని ఆయన పేర్కొన్నారు అనంతరం ఈ సభలో సీనియర్ న్యాయవాది. కొల్లి సత్యనారాయణ v కృష్ణమూర్తి k రవి clc సంఘం నాయకులు ఓరుగంటి శేషగిరి గారు మాస్ లైట్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ సిఎల్సి జిల్లా కార్యదర్శి పావెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శిరీషాలు ప్రసంగించగా డివిజన్ కార్యదర్శి ఝాన్సీ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లేటి నాగేశ్వర రావు మంగతాయి శిరోమణి శోభ కే శ్రీను సురేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఖమ్మంజిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈరోజు ఖమ్మం జిల్లా కేంద్రం మంచి కంటి ఫంక్షన్ హాల్ లో సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బోదపట్ల సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావుకి, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారికి రాష్ట్ర ప్రతినిధి బృందం ఇప్పటికే రెండుసార్లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ ఎలాంటి పురోగతి లేదన్నారు. వృత్తిలో ప్రమాదం వలన వందలాదిమంది గీత కార్మికులు చెట్టు పై నుండి పడి చనిపోవడం, వికలాంగులు కావడం జరుగుతుంది. ఇప్పటికే 520 మంది ప్రమాదానికి గురయ్యారు వీరిలో 76 మంది చనిపోయారంటే ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవచ్చు. వీటి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. టాడి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం



ఐఏఎస్ గారి చొరవతో సేఫ్టీ రోప్ 2022 లో యాదగిరిగుట్టలో రూపొందినప్పటికీ గత ప్రభుత్వం ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం కూడా జాప్యం చేస్తుంది. తక్షణమే ఇచ్చి గీత కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు పది లక్షలు రూపాయ లు ఎక్స్ గ్రేషియా నెలరోజుల లోపు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినా ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదు. ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. మెడికల్ బోర్డు విధానం తొలగించలేదు. ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు గారు తక్షణమే వీటిపై స్పందించాలి. టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే తక్షణ సహాయం తీవ్ర జాప్యం జరిగింది వాటిని వెంటనే అందివ్వాలి. బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి కేటాయించిన 22.20 కోట్ల రూపాయలతో నిర్మించిన నీరా కేఫ్ని ఎలాంటి సంబంధం లేని టూరిజం డిపార్ట్మెంట్ నుంచి తొలగించి టాడి కార్పొరే షన్ కి అప్పగించాలి అన్నారు.ప్రతి జిల్లాలో నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి కల్పించాలి అన్నారు. చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీ కి జీవో నెంబర్ 560 ప్రకారం 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి. ఖమ్మం జిల్లా ముత్తగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమిలో తాటి ఈత చెట్లు నాటి కబ్జాలో ఉన్న కల్లు గీత సొసైటీకి భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఆగస్టు 18 లోపు నిర్మించాలి. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి.50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి 4,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి. జిల్లా ప్రధాన కార్యదర్శి, గాలి మాట్లాడుతూ జిల్లాలో తాటి ఉత్పత్తుల పరిశ్రమను ఏర్పాటు చేసి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలి అన్నారు. ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలనిఏజెన్సీ ప్రాంతాలలో కల్లు సొసైటీలను పునరుద్ధరించాలని అన్నారు. ఆగస్టు రెండు నుండి 18 వరకు జిల్లాలో అమరుల యాదిలో కార్యక్రమం చేపడుతున్నామని దానిని జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు, గీతా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండం కరుణాకర్ మోటపోతుల వెంకటేశ్వర్లు కాసాని రమేష్ మొక్క నాగేశ్వరరావు బోల్లి కొండ పాపయ్య రెడ్డి మల్ల వెంకటయ్య శ వ గాని ఉపేందర్ మరికంటి శ్రీనివాసరావు ఆలూరి కోటయ్య నాయుడు ఎంకన్న మద్దెల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చదువుకోవాలి,చదువు కోసం అందరి సహకారం తీసుకోవాలి, చదువునే ఆస్తిగా భావించాలి : ఎంఈఓ ప్రభాకర్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మడిపల్లి ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు అధ్యక్షతన ఈ స్కూల్ నుండి ఆత్కూరు హైస్కూల్ కు వెళ్లిన గరికపాటి సుజాత కు ఘనంగా వీడ్కోలు సమావేశం, సన్మాన కార్యక్రమం జరిగింది. మరియు గత 49 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో స్వీపర్ బాధ్యతలు నిర్వహిస్తూ పాఠశాల పరిశుభ్రతకు తోడ్పడుతూ జూన్31న రిటైర్ అయిన వి ఆంథోనీ కి ఎంఈఓ ప్రభాకర్ చేతుల మీదుగా సన్మానం జరిగింది. గత ఏడు సంవత్సరాలుగా సంవత్సరాలుగా స్వచ్ఛంద విద్యా వాలంటీర్ గా పనిచేస్తున్న వెలగం అశోక్ కుమార్ కి అధికారులచే, ప్రధానోపాధ్యాలచే, అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల ద్వారా, పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ భవిష్యత్ మొత్తం పిల్లల చదువుల మీద ఆధారపడి ఉందని చదువును మధ్యలో ఆపవద్దని విద్యావంతులుగా, జ్ఞాన వంతులుగా, ఉద్యోగస్తులుగా తయారు చేయవలసిందిగా వారే తమ ఆస్తిగా భావించాలని భారతదేశ భవిష్యత్తు వారి మీద ఆధారపడి ఉందని చదువు విషయంలో అందరూ సహాయ సహకారాలు తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ కనకపుడి నరేంద్ర కుమారి, ఏడవ వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్, కిరణ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు , సుజాత పాత్ర మరువలేనిది అన్నారు. అంగన్వాడీ సిబ్బంది లక్ష్మీ , మాజీ ఎస్ఎంసి కమిటీ సభ్యులు. పెద్దలు ఇబ్రాయిన్, పాస్టర్స్ దేవిడ్ ,అశోక్ ,జాషువా , పుల్లారావు , అంగన్వాడీ సిబ్బంది విజయమ్మ,అరుణ ఎండిఎం సభ్యులు నాగ శేషు,దానమ్మపాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలు : చర్యలు శూన్యం

- **పజా ప్రతినిధుల ప్రమేయం ఉందనే అనుమానాలు**
- **డాక్టర్ కె.వి. కృష్ణారావు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ కట్టడాలపై అనేక దఫాలుగా విన్నవించిన అధికారులు స్పందించక పోవడం , ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో భూమిని కబ్జా చేసి, వెంచర్ల రూపంలో నిర్మాణాలు,రోడ్లు .. పైగా ఫిర్యాదు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం గమనిస్తుంటే ఇందులో ప్రజాప్రతినిధుల ప్రమేయం ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు అన్నారు. శుక్రవారం వివిధ సంఘాల నాయకులతో , బాధితులతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని రోటరీ నగర్ అంతర్భాగ శ్రీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 15 లో సర్వే నెంబరు లో 3 ఎకరాల 10 కుంటల స్థలాన్ని 2011లో చేపూరి పద్మ , సంధ్యారాణి లు కొనుగోలు చేశారని చెబుతుండగా మరోవైపు కొందరు ఇది తమ భూమి అని పేర్కొంటూ ఆ భూమిలో బలవంతంగా ప్రవేశించి , మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా , హైకోర్టు జిల్లా కోర్టు లలో తుది తీర్పు పెండింగ్ ఉండగా ఇలా ప్రవేశించి , నిర్మాణాలు చేపట్టడం అమానుషమన్నారు. కమిషనర్ కు దీనిపై గతంలోని ఫిర్యాదు చేసామని, అయినప్పటికీ చర్యలు శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సివిల్ మ్యాటర్ కాస్తా శాంతి భద్రతల సమస్యగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు చేపట్టక పోవడం వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉందా ఏమిటనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని సందేహాన్ని వ్యక్తం చేశారు. అధికారులే విషయాన్ని నిగ్గు తెల్చాలని కోరారు. రాష్ట్రంలోనే ప్రశాంత వాతావరణ కలిగిన జిల్లా కేంద్రం ఖమ్మంలో ఇటువంటి దౌర్జన్యాలు జరగడం అధికారులు చర్యలు చేపట్టకపోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉంటున్నామా ? అనేది అర్థం కావడం లేదన్నారు. ఇప్పుడైనా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను ఆపు చేయాలని , నిందితుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు , రాష్ట్ర నాయకులు ఉపేంద్ర సాహూ , జిల్లా కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా నాయకులు లాజర్, తెలంగాణ ఉద్యమకారులు రాచమల్ల ఉమా యాదవ్, రెడ్డి బోయిన వరలక్ష్మి, మహాత్మ జ్యోతిబా పూలే సొసైటీ అధ్యక్షులు పెల్లూరి విజయ్ కుమార్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భానుతు బద్రు నాయక్, ఎంబీసీ జిల్లా చైర్మన్ బాసాటి హనుమంతరావు, తెలంగాణ ఉద్యమకారులు బాలిన భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి యూనీస్, నాయకులు స్పందన, దేవుళ్ళ నాగేశ్వరరావు, తాడోజు వెంకటాచారి, కామన అనంతలక్ష్మి, చౌడం పద్మ , యాలమూడ ధనలక్ష్మి, ఆకారపు కృష్ణవేణి, ముల్లంగి పద్మ ,బాధితులు చేపూరి పద్మ , శ్రావణి, నైనీషా, నవజ్యోత్ తదితరులు ఉన్నారు.

## రైతులకు సకాలంలో రైతు భరోసా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం : టిడిపి అధ్యక్షులు కొమరం దామోదర్ రావు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ఈ ఏడాది వ్యవసాయ సీజన్ ప్రారంభ మై రెండు నెలలు గడుస్తూ రైతులు ముమ్మరం గా వ్యవసాయ పనులు చేపడుతుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించవలసిన రైతు భరోసా నిధులు సకాలంలో అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని తెలుగుదేశం పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కొమరం దామోదర్ రావు విమర్శించారు ప్రభుత్వ సహాయం అందక పోవడంతో రైతాంగం ప్రైవేటు వ్యక్తులు వద్ద అధిక వడ్డీలకు నగదు తీసుకొని,,ఎరువులు,విత్తనాలు పురుగు మందులు కొని సాగు చేయాల్సి వస్తుందని అన్నారు.

## సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ప్రస్తుత వర్షాకాలం దృశ్య సీజనల్గా వచ్చే వ్యాధుల పై జ్వరాలపై నర్సాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యం లో ఇంటింటి సర్వే నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో ఉప ఆరోగ్య కేంద్రాల వారిగా ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలతో టీములుగా ఏర్పడి మహదేవపురం, వైట్ నాగారం, కొత్త మారేడుబాక, రామారావు పేట, నిమ్మలగూడెం గ్రామాలలో సీజనల్ వ్యాధులు దృష్ట్యా ఇంటింటికి సీజనల్ వ్యాధులు మరియు ఫీవర్ సర్వే నిర్వహించి ప్రజల నుండి వివరాలు సేకరించారు ఈ సందర్భంగా పలు గ్రామాలలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు సలహాలు అందించారు. దోమల పుట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు పరిసరా పరిశుభ్రత పాటించడం ద్వారా రోగాలను దరిచేరకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుభాష్ ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్



**కొత్తగూడెం టౌన్, కెరటం న్యూస్:** పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు దొంకరాయి పరిసర ప్రాంతాల్లోని నుంచి టూ టౌన్ పరిధిలోని రుద్రంపూర్ కి నిషేధిత గంజాయిని ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న రుద్రంపూర్ తండాకు చెందిన బోడ శివ,జూలూరుపాడు మండలం కు చెందిన వనమాల వేణు మరియు మరొక మైనర్ లను రామవరం ఎస్సీబీ నగర్ గోధుమ వాగు బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 1,21,325 విలువగల 4 కేజీల 900 గ్రాముల గంజాయిని మరియు ఒక బజాజ్ పల్సర్ వాహనము,ఒక సెల్ ఫోన్ ను సీజ్ చేయడం జరిగిందని సీఐ రమేష్ తెలిపారు.

## నాలుగో తరగతి ఉద్యోగులకు ఉచిత క్వార్టర్స్ ఇవ్వాలి : బుర్రి వెంకటేశ్వర్లు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నాలుగో తరగతి ఉద్యోగుల ప్రథమ మహాసభ ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం మున్సిపాలిటీ నుండి టీఎన్జీఎస్ ఫంక్షన్ ఉన్న వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం టీఎన్జీవోస్ జిల్లా నాయకులు బుల్లెట్ శ్రీను జండా ఆవిష్కరణ సభ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో నగర పాలక సంస్థ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నగర అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మల్లెపాక బంగారి సభ నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా నగరపాలక సంస్థలో నాలుగో తరగతి ఉద్యో గులుగా ఉన్న అనేకమంది చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ జరుపుకుంటున్నా రని ప్రభుత్వాలు పాలకులు మారిన నిబద్ధత తో తమ పారిశుధ్య పనులు ఇచ్చిన బాధ్యత లను సక్రమంగా నెరవేరుస్తున్నామని అన్నా రు, పాలకులు తమ నాలుగో తరగతి ఉద్యోగాలలో పట్ల వివక్షత చూలుతున్నారని తక్షణమే వివక్షత మాని, పర్మినెంట్ ఉద్యోగ స్తులకు రావలసిన న్యాయమైన సమస్య లను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘకాలంగా నగరపాలక సంస్థలో పనిచే స్తున్న తమకు ఉచితంగా క్వార్టర్స్ మంజూరు చేయాలని , విద్యార్హతను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలని తీర్మానం మహాసభలో రేవతి సెంటర్ నందు గత 50 సంవత్సరాలుగా ఉన్న మున్సిపాలిటీ కోటర్స్ని పర్మినెంట్ ఉద్యోగులైన వారికి వెంటనే ఇవ్వాలని తీర్మానం చేశారు. అదేవిధంగా ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా తీర్మానం చేయడం జరిగింది అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. నగరపాలక సంస్థ నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నూతన కమిటీ ఎన్నిక క్లాస్ ఫోర్త్ యూనియన్ గా జిల్లా గౌరవ అధ్యక్షులుగా సూరేపల్లి శ్రీనివాస్,గౌరవ సలహాదారుడుగా కే.మల్లయ్య నగర అధ్యక్షులుగా బుర్రి వెంక టేశ్వర్లు,కార్యదర్శిగా మల్లెపాక బంగారి, కోశాధికారిగా కుక్కల చంద్రశేఖర్, ఉపాధ్యక్షు లుగా బచ్చలకూరి సైదులు, దేవరకొండ రమేష్ ,మహిళా అధ్యక్షులుగా సిహెచ్ గోపమ్మ, నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గ ప్రసాద్, సూర్యం బాబు, కడియాల వీరాస్వామి, పాతకోటి రవి కుమార్, గుంతేంటి వెంకటేష్, మాధవి, సక్కు బాయి తదితరులు నాయకులు ఎన్నుకున్నారు.

## మూలకపాడులో వనమహోత్సవం

- మొక్కలు నాటిన ఎంపీపీ జడ్పీటీసిలు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** వన మహోత్స వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధి ములకపాడు గ్రామపంచాయతీలో , దుమ్ముగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఎంపీపీ రేసు లక్ష్మి జడ్పీటిసి తెల్లం సీతమ్మ లు మొక్కలను నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా భావితరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని పర్యావరణాన్ని అందించిన వాళ్ళం అవుతారని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు, దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పుల్లారెడ్డి అదనపు కార్యక్రమాధికారి సుకన్య గ్రామీణ ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు వెంకటేష్, ఉషారాణి గ్రామపంచాయతీ కార్యదర్శులు సాహితి ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోండి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్ :** శుక్రవారం కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు జిల్లాలో ని అన్ని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు,రైటర్లు,టెక్ టీం ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపా రు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉం డాలని సూచించారు.ఏవైనా సందేహా లు తలెత్తితే డీసీఆర్బీ అధికా రులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవా లని తెలిపారు.కేసు నమోదు అయిన ప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతి విషయాన్ని ఆన్లైన్లో పొందుపరి చాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచిం చారు.ఆన్లైన్లో పొందుప రిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు.నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూ ర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహామాన్, డీసి ఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, భద్రాచలం సీఐ సంజీవరావు, దుమ్ముగూడెం సీఐ అశోక్,మంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణా కర్, 3టౌన్ సీఐ శివప్రసాద్,ఇల్లందు సీఐ సత్యనారాయణ, అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి..

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** ఏఐఎస్ఎఫ్ మహబుబాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గార్ల మండలంలో ఉన్న జూనియర్ కళాశాల ను సందర్శించారు ఈ సందర్భంగా కళాశాల లోని విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ సమావే శం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావే శంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్, కార్యదర్శి వెలుగు శ్రావణ్ మాట్లాడు తూ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యల పై దృష్టి పెట్టాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాలలో విద్యారంగం మొత్తం భ్రష్టు పట్టిందని అని అన్నారు.గత ముఖ్యమంత్రి నిండు అసంబ్లీలో ప్రభుత్వ జూనియర్ ఖళాశాలలో మధ్యాహ్న భోజన పతకాన్ని అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు.



# బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చెయ్యాలి






ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : దేశంలో గిరిజన హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని గిరిజన చట్టాలను కాపాడే విధంగా జాతీయ గిరిజన కమిషన్ కృషి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన జాతీయ గిరిజన కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అధికారికంగా ప్రభుత్వ అధికారుల సమావేశం నిర్వహించారు. గిరిజన సమస్యలపై వివిధ శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సమస్యలపై భూక్యా వీరభద్రం అనేక అంశాలు కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. పోడు భూముల సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యను పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అటవీ నియమాల చట్టంతో గిరిజన చట్టాలకు భంగం కలిగే ప్రమాదం ఉందని వెంటనే అటవీ నియమాలు చట్టాన్ని రద్దు చేసే విధంగా జాతీయ గిరిజన కమిషన్ కృషి చేయాలని అన్నారు. రాష్ట్రాల విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేసిన విభజన చట్టంలో బయ్యారం హక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని, ఇప్పటికైనా ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపట్టి ఏజెన్సీ ప్రాంత గిరిజన బిడ్డలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాంటి కృషి చేయాలని కోరారు. బెస్ట్ అవైలబుల్ పథకం కింద ప్రైవేట్ స్కూలుకు కేటాయించే సీట్ల సంఖ్యను పెంచాలని స్కాలర్‌షిప్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ భానోత్ బన్సీలాల్ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. వివిధ అంశాలపై మాట్లాడారు. గిరిజన సంఘం లేవనెత్తిన అనేక అంశాలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అటవీశాఖ అధికారులతో మాట్లాడిరచారు. కారేపల్లి ప్రాథమిక వైద్యశాలకు గిరిజన సంఘ విజ్ఞప్తి మేరకు 108 మంజూరి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా కృష్ణ నాయక్, ధరావత్ సంధ్యా నాయక్, జిల్లా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విజయ ఇంజనీరింగ్ కళా శాలలో ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ గ్రాండ్ సక్సెస్



ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్: స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు విన్సన్ గ్లోబల్ టెక్నాలజీ మరియు కిట్స్ కార్ట్ ఇన్నోవేషన్స్ సంయుక్తంగా ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌ని కోర్ బ్రాంచెస్ అయిన ఈసీఈ మరియుఈఈఈ విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్‌ని మూడు రౌండ్స్ లో నిర్వహించడం జరిగింది. మొదటిగా టెక్నికల్ రౌండ్ తర్వాత గ్రూప్ డిస్కషన్ తదుపరి హెచ్ఆర్ రౌండ్స్ ద్వారా విద్యార్థులను ఫాక్స్ కాన్ అంఫెనోల్ మరియు ఇండోమిమ్ అనే సంస్థలలో 35 మంది విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. ఎంపికైన విద్యార్థులు వచ్చే వారంలోనే బెంగళూరు లో జాయిన్ అవుతున్నారని తెలిపారు. శ్రీ బి.సురేష్ గారు హెచ్ ఆర్ మేనేజర్ విన్సన్ గ్లోబల్ టెక్నాలజీస్ మరియు జి. సూర్య ప్రకాష్ మేనేజింగ్ డైరెక్టర్ కిట్స్ కార్ట్ ఇన్నోవేషన్ ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్‌ని నిర్వహించడం జరిగింది. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా తరుణం కళాశాలలో ఆన్ క్యాంపస్ డ్రైవ్‌ని నిర్వహించటం, దాని ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశం కల్పించినందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు, ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు. కళాశాల వైస్ చైర్ పర్సన్ పి విజయలక్ష్మి ఈ డ్రైవ్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు, ముఖ్యంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇకముందు రెగ్యులర్ బేసిస్‌లో ఆన్ క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి చిన్నయ్య, డీన్ డాక్టర్ డి శ్రీనివాసరావు మరియు వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# గిరిజన కుటుంబాన్ని హత్య చేసిన నిందితుడిని శిక్షించాలి

- హైదరాబాద్ రవీందర్ నాయక్ నగర్‌లోనిరసన
- నిందితుడిని జీవిత ఖైదీగా నిర్ణయించాలి
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి
- బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలి
- ఎం.ధర్మనాయక్ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన సంఘం డిమాండ్



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్: హైదరాబాద్ ఫలక్నామా డివిజన్ పరిధిలో రవీందర్ నాయక్ నగర్ చౌరస్తాలో గిరిజన దంపతులకు హత్య చేసిన నిందితుడిని వెంటనే శిక్షించాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మానాయక్ మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ చిన్న రావుపేట మండలం 16 చింతల తండాలో లంబాడి తెగకు చెందిన బాణావత్ సుగుణ, శ్రీనును హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. మేకల నాగరాజు (బన్నీ)ని జీవిత ఖైదుగా ప్రభుత్వం ప్రకటించాలని, కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. నెలరోజులపాటు ప్లాన్ చేసి కత్తిని తయారు చేయించుకుని రెక్కి నిర్వహించి రాత్రి 2 గంటల తర్వాత హత్య చేయడాన్ని చూస్తే ఈ. ద్రోహిని కఠినంగా శిక్షించడం తప్ప వేరే మార్గం లేదని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు హత్యల పాలన కొనసాగుతున్నదని మరోసారి ఇట్లాంటి సంఘటనలు జరగకుండా కఠినమైనటువంటి శిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు.దీప్తికి రక్షణ కల్పించాలని, మదన్ ని. మెరుగైన వైద్యం అందించాలని అన్ని రకాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు.రామ్ కుమార్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాలునాయక్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంగోత్ కృష్ణ నాయక్.సిఐటియు జిల్లా కార్యదర్శి సభావత్ కిషన్, చిన్న శ్రీను నాయక్. లచ్చిరాం నాయక్.ఆంజనేయులు, శత్రు, హరియా పాల్గొంటూ నిందితుడిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు.లేనిచో రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటం నిర్వహిస్తామని దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని, గిరిజనులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- జడ్పీ చైర్మన్ కమల్ రాజు



చింతకాని, కెరటం న్యూస్: చింతకాని మండలం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వసతులను పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వసతులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం నాడు పరిశీలించడం జరిగింది మొదటిగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు, అనంతరం డిజిటల్ క్లాస్ రూంను పరిశీలించి అనంతరం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో మాట్లాడి స్కూల్ కు కావలసిన వసతులను అడిగి తెలుసుకున్నారు సాధ్యమైనంతవరకు పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు,అనంతరం విద్యార్థులతో మాట్లడి విద్యార్థుల సమస్యలు ఏమైన ఉన్నాయ అని అడిగితెలుసుకున్నారు అనంతరం మధ్యన భోజనశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు..

## గిరిజన దంపతులను హత్య చేసిన దుండగుడు నాగరాజును వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి...



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి: వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం 16 చింతల తండాలో గిరిజన దంపతులు బానోత్ శ్రీను భార్య బానోత్ సుగుణ ఇంటి బయట నిద్రిస్తుండగా మేకల నాగరాజు ఆలియాస్ బన్నీ రాత్రి రెండు గంటల సమయంలో మరణ ఆయుధాలతో ఇంటికి వెళ్లి వారిని హత్య చేశారని, ఇద్దరి నీ గొంతు కోసి చంపేశాడని అటువంటి దుర్మార్గుడుని వెంటనే అరెస్టు చేసి శిక్షపడేలా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అమాయక గిరిజనులపై దాడి చేసి హత్య చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపి గిరిజన కుటుంబాన్ని న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకీ గిరిజనులపై హత్య అత్యాచారం దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ మండలంలో గిరిజన యువకుడిని అకారణంగా అరెస్టు చేసి చేయి చేసుకున్న ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేస్తూ గార్ల మండలంలోని స్థానిక డోర్నకల్ రోడ్డుపై రాస్తారోకో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు మాలోత్ శాంతి కుమార్ నాయకులు ఆర్. వీరన్న, ఎల్. శ్రీను, ఆర్. రాజేష్,బి. వెంకన్న,డి. లక్ష్మి,బి. ఘంసి, తదితరులు పాల్గొన్నారు.